MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 14-05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# నకిలీ కుల ధ్రువీకరణ పత్రంతో


# ప్రభుత్వ ఉద్యోగం...




## ఇప్పుడు జిల్లా వ్యవసాయ అధికారిగా వైభోగం?!

- హవ్వ... ఆదిపత్య వర్గంలో జన్మించిన వ్యక్తికి దళితుడని సర్టిఫికెట్ ఇస్తారా ?
- ఇచ్చారేపో అనుకో... అర్హుడైన దళితుడికి దక్కాల్సిన ప్రభుత్వ ఉద్యోగాన్ని కూడా కట్టబెడతారా ??
- దళితుల్ని మోసం చేసి అందలమెక్కిన ఆ ఉన్నతాధికారిపై చర్యలేవి?!, తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలి... కఠినంగా శిక్షించాలి
- కడజాతి సామాజిక వర్గ సిబ్బందిపై జులుం... హక్కులను గురించి అడిగితే టార్చర్ చేస్తున్నాడని కార్యాలయ సిబ్బంది గగ్గోలు
- బయటికి పొక్కిన అసలు నిజం.. కుల విభజన నేపథ్యంలో సదరు అధికారి అసలు రహస్యం బట్టబయలు
- ఉన్నత అధికారులకు పిర్యాదు, ఆర్టీఐ ద్వారా ప్రశ్నలు..!?
- సమగ్ర విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలంటున్న
  - తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షులు వైద్యనాథ్..

పూర్తి వివరాలతో మరో క్రైమ్ మిర్రర్ కథనంతో మీ ముందుకు..



2లో

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది..**

తెలంగాణ స్టేట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో(క్రైమ్ మిర్రర్)

నకిలీ దళిత కుల ధ్రువీకరణ పత్రంతో ప్రభుత్వ ఉద్యోగం పొంది, జిల్లా వ్యవసాయ అధికారిగా చలామణి అవుతున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ఉన్నత సామాజిక వర్గంలో జన్మించిన సదరు జిల్లా అధికారి, నకిలీ కుల ధ్రువీకరణ పత్రం ఆధారంగా ఉద్యోగం సంపాదించాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. న్యాయంగా దళితులకు దక్కాల్సిన ప్రభుత్వ ఉద్యోగాన్ని తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం తో పొందిన అధికారిపై సస్పెండ్ చేసి సమగ్ర విచారణ జరిపించాలని దళిత సంఘాల నేతలు కోరుతున్నారు.

# నకిలీ కుల ధ్రువీకరణ పత్రంతో ప్రభుత్వ ఉద్యోగం...

## ఇప్పుడు జిల్లా వ్యవసాయ అధికారిగా వైభోగం?!




(మొదటి పేజీ తరువాయి)ది

ఒక పక్క నకిలీ కుల ధ్రువీకరణ పత్రంతో ఉద్యోగం సంపాదించిన సదరు ఉన్నతాధికారి తన కార్యాలయంలో పని చేసే కింది స్థాయి సిబ్బందితో పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నాడని విమర్శలను మూటగట్టుకున్నాడు. నకిలీ దళిత సర్టిఫికెట్ తో ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించిన సదరు అధికారిపై వర్గాలకు చెందిన కిందిస్థాయి సిబ్బందిని మానసికంగా వేధిస్తున్నాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దళిత కులాల జాబితాలో పత్తాలేని కులం పేరుతో అతగాడు కుల ధ్రువీకరణ పత్రాన్ని సంపాదించి ఎస్సీ రిజర్వేషన్ కోటాలో ఉద్యోగాన్ని పొందిన సదరు అధికారికి, నకిలీ కుల ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించింది ఇచ్చింది ఎవరు.. అతనికి అండగా ఉన్నది ఎవరు అన్నది ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఆధిపత్య కుల సామాజిక వర్గంలో పుట్టి, దళిత కార్డుతో విద్యా, ఉద్యోగం సాధించిన అతడి గాడి తీరు పై సంబంధిత కార్యాలయ సిబ్బంది తో పాటు జిల్లాలోని దళిత ఉద్యోగులు ఆగ్రావేశాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశం జిల్లాకు చెందిన ఆ పొరుగు రాష్ట్ర అధికారి తీరు ఇప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలోను చర్చనీయాంశంగా మారింది. కడజాతి కుల ధ్రువీకరణ తీసుకొని పత్రాన్ని సంపాదించి, ఇల్లీగల్ గా ఉద్యోగం సాధించిన ఆ అధికారి, అదే కడజాతి సిబ్బందిపై చూపుతున్న వివక్షపై దళిత ఉద్యోగులు కన్నెర్ర చేస్తున్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో పని చేస్తున్న దళిత సామాజిక వర్గానికి సిబ్బంది ,ఆ అగ్రికల్చర్ అధికారి వేధింపులను తాళలేక పోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే తమని వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను సదరు ఉన్నతాధికారి ఉద్దేశ పూర్వకంగా వేధిస్తున్న తీరును అతడిపైన ఉండే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినట్లుగా తెలుస్తోంది. నకిలీ కుల ధ్రువీకరణ పత్రం ద్వారా ఉద్యోగాన్ని సంపాదించడమే కాకుండా, కార్యాలయంలోని దళిత ఉద్యోగులను వేధిస్తున్నారన్న ఆరోపణలు లెక్కకు మించి వినిపిస్తున్నప్పటికీ, పైస్థాయి అధికారులు అతడిపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని దళిత సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. సదరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కులాన్ని తెలియజేయాలని కోరుతూ, ఆర్టీఐ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతోమంది ధరఖాస్తులు చేశారని, సత్వరమే ప్రభుత్వం స్పందించి నిజాలను బహిర్గతం చెయ్యాలని వారు కోరుతున్నారు.. ఇదే కాక తన సర్వీస్ రిజిస్టర్ ని సైతం, స్వదస్తూరితో రాసినట్లు, రికార్డులను ట్యాంపరింగ్ చేసినట్లు సమాచారం..? జిల్లా కలెక్టర్ కి సమాచారం లేకుండా, తన పరిధి దాటి వ్యవహరిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సదరు అధికారిపై సమగ్ర విచారణ జరిపించాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. సదరు ఉన్నతాధికారి వేధింపులతో ఇబ్బంది పడుతున్న ఎస్సి, ఎస్టి, ఉద్యోగులు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. , విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు..

### దళితులకు అన్యాయం చేస్తే సహించేది లేదు- తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి. వైద్యనాథ్



దళితులకు అన్యాయం చేసే ఏ చర్యనైనా తాము సహించభోమని, ఎన్నో అవమానాలు, ఎన్నో ఇబ్బందులు ఎదురుకున్న దళితులు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పుణ్యమా అంటూ, వృద్ధిలోకి వస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.వైద్యనాథ్ అన్నారు... కానీ కొంతమంది ఇల్లీగల్ గా, కులాన్ని మార్చుకొని, నకిలీ సర్టిఫికెట్ లతో ఉద్యోగాలు చేస్తున్నారని అనేక ఆరోపణలు వినపడుతున్నాయి.. అలాంటి వారు ఏ డిపార్ట్మెంట్ లో ఉన్నా వారిపై ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రత్యేక కమిటీ ద్వారా వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అగ్రికల్చర్ అధికారి కుల ధ్రువీకరణపై అనేక ఆరోపణలు వస్తున్నాయని, ఉన్నత అధికారులు వెంటనే ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు బహిర్గతం చెయ్యాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.. కులాన్ని దుర్వినియోగం చేసే ఎవరిని కూడా ఉపేక్షించవద్దని ఆయన అన్నారు.. ఇంతే కాకుండా అతని కింద పనిచేసే అధికారులు, ఉద్యగులు హక్కుల గురించి అడిగితే, వాళ్ళను అకారణంగా వేధించడం జిల్లాలో పరిపాటిగా మారిందని.. మారుమూల జిల్లా కాబట్టి వ్యవసాయ ఉద్యోగులు భయంతో, అతని అరాచక పాలనను భరిస్తున్నట్లు తెలుస్తుందని, ఉన్నత అధికారులు ఈ అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు..



## రాజేంద్రనగర్ లో ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు

**రాజేంద్రనగర్, (క్రైమ్ మిర్రర్):** గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా గంజాయి సప్లై చేస్తూ విక్రయిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు ఒక్కసారిగా దాడి చేసి అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేంద్రనగర్ పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే ఫ్లైఓవర్ పిల్లర్ నెంబర్ 240 చోటుచేసుకుంది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ సూపర్డెంట్ శంషాబాద్ కృష్ణప్రియ సూచన మేరకు అసిస్టెంట్ ప్రొఫెషన్ ఎక్సైజ్ సూపర్డెంట్ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజేంద్రనగర్ లోని పివిఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 240 వద్ద గంజాయి అక్రమ రవాణా చేస్తూ విక్రయిస్తున్నారని పక్క సంవత్సరం రావడానికి ఒక్కసారిగా శంషాబాద్ ఎక్సైజ్ సీఐ దేవేందర్ రావు తో కలిసి దాడులు నిర్వహించి అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సందీప్ కుమార్ జైల్లో అదుపులోకి, అతని వద్ద నుండి 11,825 కిలోల ట్రై గంజాయి, మొబైల్ ఫోన్లను స్వాధీనం తీసుకున్నారు. నిందితుల్ని పూర్తిస్థాయిలో విచారించగా ఒరిస్సా రాష్ట్రం గజపతి జిల్లా కు చెందిన సందీప్ కుమార్ జైన, ఒరిస్సా నుండి డ్రై గంజాయిని అక్రమ రవాణా చేసి రాజేంద్రనగర్, చింతల్ మెట్, అరాంఘర్ ప్రాంతాల్లో సరఫరా చేస్తూ విక్రయిస్తున్నట్లు నిందితుడు తెలిపారు. నిందితుడుపై ఎన్డి పీఎస్ చట్టం 1985 సెక్షన్ కింద కేసు నమోదు చేసి నిందితుల్ని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ దేవేందర్ రావు, ఎస్సైలు హరికృష్ణ, రాఘవేందర్, విష్ణుమూర్తి, కానిస్టేబుల్ లు లో లింగం, సిద్దయ్య, హరీష్ రెడ్డి, హరికాంత్ రెడ్డి, నగేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా మరియు సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో సీఎంఈ

**సోమాజిగుడా, (క్రైమ్ మిర్రర్):** తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లకు తలసేమియా సికిల్ సెల్ అనీమియా నిర్ధారణ, నిర్వహణతో పాటు నివారణలో తాజా పరిణామాలపై శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా నిరంతర వైద్య విద్య కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బానోత్ సత్యవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బానోత్ సత్యవతి మాట్లాడుతూ అట్టడుగు స్థాయిలో జన్యు రుగ్మతలకు సంబంధించి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ సామర్థ్యాన్ని బలోపేతం చేయడంలో నిరంతర వైద్య శిక్షణ కీలక పాత్రను పోషిస్తుందని అన్నారు. దీనిపైన మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ సిఎంఈ లో “తలసేమియా మరియు సికిల్ సెల్ అనీమియా – రోగ నిర్ధారణ మరియు నిర్వహణ” అనే అంశంపై టి ఎస్ సి ఎస్ కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్, టి ఎస్ సి ఎస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి రత్నవల్లి కోటపల్లి, టి ఎస్ సి ఎస్ వైద్య అధికారి డాక్టర్ కె సరోజ నేతృత్వంలో ప్యానెల్ చర్చ జరిగింది.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అంటే స్కిల్స్ అవసరం







మామిడాల శివ కుమార్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి:** ఖమ్మం నగరంలోని సమర్థనం దివ్యంగుల సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన మూడు నెలల ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని విద్యావేత్త డా. మామిడాల శివ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అంటే స్కిల్స్ అవసరం అని కంప్యూటర్ శిక్షణతో ఉద్యోగాలలో రాణించ వచ్చని అన్నారు. కంప్యూటర్ స్కిల్స్ ఉంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మహిళలకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ఏర్పాటు చేయడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న నిర్వాహకులను మరియు సమర్థనం దివ్యంగుల సంస్థ ప్రతినిధులను అభినందించారు. ఈ సందర్భంగా సమర్థనం రాష్ట్ర కో ఆర్డినేటర్ నలువు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ధ్యేయంగా శిక్షణ కొనసాగుతుందని సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. 25 మంది మహిళలకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కోర్సులో చేరిన వారికి బ్యాగ్, మెటీరియల్, నోట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వర్సటైల్ ఐటీ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోడిరెక్క ఉమా శంకర్, కమ్యూనికేషన్ స్కిల్స్ బోధకులు రచ్చ సతీష్ మోహన్, ట్రైనర్ కల్లెపు అఖిల తదితరులు పాల్గొన్నారు.

# కొలతలు లేకుండా రోజు కూలీ 600 రూపాయలు చెల్లించాలి



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కొలతలు లేకుండా రోజుకు 600 రూపాయలకు కూలీని చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని నాగారం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద కూలీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేరళ వామపక్ష ప్రభుత్వం కొలతలు లేకుండా రోజు కూలీ 600 రూపాయలు ఇస్తూ కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తుందని కేరళ విధానాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులను సక్రమంగా కేటాయించకుండా,కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయకుండా పేదలకు ఉపాధిని కల్పించే ఈ పథకాన్ని క్రమక్రమంగా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని కూలీలందరూ ఈ పథకం రక్షణ కోసం ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలని పథకాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ మండల సహాయ కార్యదర్శి గొల్ల శివ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏర్పుల పాండు, చిప్పలపల్లి శంకరయ్య,బల్లేపు స్వామి, పర్వతం గట్టు,గోళ్ళ వెంకటమ్మ, ఏర్పుల సబిత, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో రైతులు అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ చినుకని శివప్రసాద్



**భూదాన్ పోచంపల్లి, మే 13(క్రైమ్ మిర్రర్):** ఐకెపి సెంటర్లలో ఉంటున్న రైతులు,హమాలీలు ఉష్ణోగ్రతల దృశ్య వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివ ప్రసాద్ రైతులకు సూచించారు. మంగళవారం పోచంపల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతులతో ధాన్యం విక్రయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఉష్ణోగ్రతలు బలపడుతున్నందుకు రైతులకు హమాలీలకు ఎండ తీవ్రత పట్ల వడదెబ్బ నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని త్వరితగతన కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం జరిగిన హుస్నాబాద్ లోని పోచంపల్లిలో వడదెబ్బకు గురై రైతు చనిపోయిన విషయాన్ని తీవ్రంగా ఖండించారు. కావున రైతులను ఇబ్బంది గురి చెయ్యకుండా పలు సౌకర్యాలు కల్పించి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వడదెబ్బ నివారణ మందు సుమారు రెండు లక్షల డోసులు పంపిణీ చేసే ప్రణాళిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ సభ్యులు చిలివేరు సైదులు, సాగర్ రైతులు పాల్గొన్నారు.



# త్వరలో ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్లే స్కూల్స్

**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలో ప్లే స్కూళ్లను ప్రారంభించనుంది. ప్రైవేటు పాఠశాలలలో ప్లే స్కూల్స్ పేరిట లక్షల రూపాయల ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తుండడం గమనించిన ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను, నైపుణ్యాలను పెంచుతూ నాణ్యమైన విద్యను ఉచితంగా అందజేసి ఇటు విద్యార్థులకు అటు తల్లిదండ్రులకు మేలు చేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే తెలంగాణలో ముందుగా 1000 ప్రభుత్వ పాఠశాలలో ప్లే స్కూల్స్ ప్రారంభించనున్నారు.

# జోరుగా మధుర ఫలం మామిడి అమ్మకాలు



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండల కేంద్రంలో గత వారం రోజుల నుండి మధుర ఫలం మామిడి పండ్ల అమ్మకం జోరు అందుకుంది. మండలంలోని వివిధ గ్రామాల నుండి మామిడిపండ్ల అమ్మకం దారులు పెద్ద ఎత్తున వలిగొండ మండల కేంద్రానికి తీసుకువచ్చి కుప్పలుగా పోసి అమ్ముతున్నారు. మామిడి పండ్లు పసుపు పచ్చ రంగులో ఆకర్షణీయంగా తీయని వాసనతో కొనుగోలుదారులను కట్టిపడేస్తుండడంతో మామిడి పండ్లను ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. గత వారం రోజుల క్రితం వరకు మామిడి పండ్లు అంతగా అమ్మకానికి రాకపోవడంతో నిట్టూర్చిన జనం గత వారం రోజుల నుండి కుప్పలు తెప్పలుగా వస్తున్న మామిడి పండ్లను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు.



# ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం జెండా ఆవిష్కరణ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ మనోహర్,
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి రమేష్

**రామన్నపేట యాదాద్రి భువనగిరి జిల్లా:** రామన్న పేట మండలం లో తెలంగాణా రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ మనోహర్, జనరల్ సెక్రటరీ మేడి రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎం ఆర్.రవీందర్ ప్రధాన కార్యదర్శి బొట్ల.రాజేశ్వర్ హాజరై జెండా ఆవిష్కరించారు మండల కేంద్రంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథి లుగా ఎస్ ఇ సుధీర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ డా బి ఆర్ అంబేద్కర్ ఆశయా సాధన కోసం పనిచేయాలని, వారిని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ప్రమోషన్లో రిజర్వేషన్ వ్యతిరేకిస్తూ కొన్ని సంఘాలు న్యాయ స్థానాలు వెళ్లి తప్పుడు నివేదికలు సమర్పిస్తూ ప్రమోషన్ ఆపడం జరిగింది. కానీ మా కు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన ప్రమోషన్లను ఎవరు ఎన్ని కుట్రలు చేసినా సాధించి తీరుతామని అన్నారు. అలాగే మా సమస్యలు ఏమైనా ఉన్నా ఇటు ప్రభుత్వంతో యాజమాన్యాల తో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఇ వెంకటేశ్వర్లు (భువనగిరి ) మల్లికార్జున్ (చౌటుప్పల్) సబ్ డివిజన్ ఎ డి లు బాలు నాయక్, మచ్చేందర్,శ్రీకాంత్,కంపెనీ అధ్యక్షులు ఆనంద్ బాబు,కార్యదర్శి బీచుపల్లి, 1104 జిల్లా అధ్యక్షులు యాదగిరి, 327 జిల్లా అధ్యక్షులు మహేష్,బీసీ ఉద్యోగుల సంఘము అధ్యక్షులు మురళి,భువనగిరి డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గయ్య, మహిళా ప్రతినిధి స్వరూప, వివిధ మండల ఏ ఇ లు, విద్యుత్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ మాదిగను పరామర్శించిన మంద కృష్ణ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఇటీవల ప్రమాదానికి గురై కాలు ప్యాక్చర్ తో బాలాపూర్ చౌరస్తాలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా నాయకులు బత్తిన సుధాకర్ మాదిగను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ



సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ సుధాకర్ మాదిగ త్వరగా కోలుకుని, ప్రజలకు తన సేవలు అందించాలని ఆకాంక్షించారు. సుధాకర్ మాదిగ ప్రమాదానికి గురికావడం చాలా ఆవేదనకు గురిచేస్తుందన్నారు. సుధాకర్ మాదిగకు వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ నా సహాయ సహకారాలు, మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం మనకు లభించింది
- ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం ఖమ్మం హార్వెస్ట్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మొదటి విడతలో మే 13 నుంచి మే 17 వరకు 5 రోజుల పాటు కంటెంట్ ఎన్ రిచ్మెంట్ డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాలపై హార్వెస్ట్ పాఠశాల వద్ద 453 గణితం సోషల్ 436 ఇంగ్లీష్ 326 మంది టీచర్లకు 168 మండల స్థాయి రిసోర్స్ పర్సన్ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఐఆర్పీలు 62 మందికి శిక్షణ అందిస్తున్నట్లు విద్యా శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు.టీచర్ వృత్తిలో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని నిరుపేద రైతులు కూలీలు బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు.భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. విద్య ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న అసమానతలను తగ్గించే అవకాశం ఉందని విద్య ద్వారా జీవన ప్రమాణాలు మెరుగు అవుతాయని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని తన చిన్నతనంలో కూడా 7వ తరగతి చదివే సమయంలో విజయలక్ష్మి అనే టీచర్ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగానే తాను నేడు ఐఏఎస్ అధికారి స్థాయికి ఎదగడం జరిగిందని అన్నారు. సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని విద్యార్థులను మంచిగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంగ్ల భాష పరిజ్ఞానం ద్వారా మన విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రపంచంలో సులభతరంగా ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుందని ప్రపంచ స్థాయి అవకాశాలు మన విద్యార్థులకు చేరువ అవుతాయని అన్నారు. గత సంవత్సరం 34 పాఠశాలల్లో ఉన్న 3 నెలల సమయంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగిందని వచ్చే విద్యా సంవత్సరం నుంచి వీటిని ఐవిపి ప్యానల్స్ అందుబాటులో ఉన్న 100 పాఠశాలలకు విస్తరించేందుకు ప్రణాళికలు తయారు



చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.పిల్లలకు ఆంగ్లం నేర్పిస్తున్న అంశంపై తల్లిదండ్రులకు సమాచారం అందించాలని పిల్లలకు మంచి కంటెంట్ అందాలని అవసరమైన పరికరాలు స్పీకర్లు సమకూర్చుకోవాలని ప్రతి రోజూ అరగంట సమయం స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు పిల్లలకు జరగాలని అన్నారు. భవిత సెంటర్ వద్ద అవసరమైన పరికరాలను అందుబాటులో పెడుతున్నామని దివ్యాంగులకు అనుకూలంగా టాయిలెట్స్ ఏర్పాటు చేశామని రవాణా ఇబ్బందులు ఉన్న 20 భవిత సెంటర్ల వద్ద విద్యార్థుల కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దివ్యాంగ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యేందుకు అవసరమైన పరికరాలను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.దివ్యాంగులు స్వతంత్రంగా సమాజంలో బ్రతికేలా వారిలో ధైర్యం నింపే విధంగా భవిత కేంద్రాలలో శిక్షణ అందించాలని అన్నారు. దివ్యాంగులు తమ శక్తిని తెలుసుకునేలా ప్రోత్సహించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని నిరుత్సాహపరిచేలా ప్రవర్తించవద్దని అన్నారు. ప్రేమతో దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అవుతూ వారికి శిక్షణ అందించే ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని విద్య బోధన మెరుగు పరిచేందుకు అవసరమైన మౌళిక వస్తువుల కల్పన ఇన్ ఫ్రా సృష్టికి జిల్లా యంత్రాంగం తరుపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ సిఎంఓ రాజశేఖర్ ఏఎంఓ రవి కుమార్ ఎంఐఎస్ రామకృష్ణ హార్వెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ రవి మారుతి ప్రిన్సిపాల్ పార్వతి రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు మట్టి తరలిస్తున్న టిప్పర్ లను అడ్డుకున్న గ్రామస్తులు...

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ న్యూస్:** పెద్దపల్లి / సుల్తానాబాద్, మే 13: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామస్తులు ఓవర్ లోడ్ తో తరలిస్తున్న చెరువు మట్టి లారీలను మంగళవారం అడ్డుకున్నారు. పర్మిషన్ల పేరుతో ఇష్టానుసారంగా అధిక లోడ్ తో చెరువు మట్టిని టిప్పర్ ల ద్వారా తరలించడం వలన గ్రామంలోని రోడ్లు ధ్వంసం అవుతున్నాయని పేర్కొన్నారు. అధిక లోడ్ తో వెళ్తున్న మట్టి లారీలను నియంత్రించాల్సిన ఆర్టీవో, మైనింగ్, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. అయితే పెద్దపల్లి జిల్లాలో ఉన్నటువంటి చెరువుల నుండి మట్టి తీయడానికి అనుమతి ఇవ్వలేదు. తాజాగా జిల్లాలో సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ రెవెన్యూ శివారు లోని శనగకుంట నుండి చెరువు మట్టి తీయడానికి సుల్తానాబాద్ కు చెందిన పలు



బ్రిక్స్ కంపెనీలు అయినటువంటి ఎర్రబెల్లి బ్రిక్స్ – 15, భరణి బ్రిక్స్ – 15, %జదీజ% బ్రిక్స్ – 15, ఆంజనేయ బ్రిక్స్ – 30, జానకి బ్రిక్స్ – 30 టిప్పర్ ల చొప్పున మొత్తం 105 టిప్పర్ ల చెరువు మట్టిని బ్రిక్స్ యజమానులు తరలించుకునేందుకు కలెక్టర్ అనుమతి ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.



# బ్రాహ్మణ పల్లి గ్రామంలో పశు వైద్య శిబిరం

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని మండల పశు వైద్యాధికారీ డాక్టర్ యాకుబ్ ప్రారంభించి మాట్లాడుతూ పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు సుమారుగా 246 పశు వులకు టీకాలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో వి. ఏ రాజు గోపాలమిత్రలు గోవింద్ కిష్టయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు

# కోర్టు ఉద్యోగాల పేరుతో 31 మంది మహిళలకు కుచ్చు టోపీ..

- మోసగించి 10 లక్షలు వసూలు చేసిన జూనియర్ అడ్వకేట్, క్లర్క్
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి..

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** గత కొంత కాలంగా నల్గొండ జిల్లా కోర్టులో స్వీపర్, అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి, కోర్టు పరిసరాలను కేంద్రంగా చేసుకుని నిరుద్యోగ యువతను లక్ష్యంగా, చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలిసి, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, ఇట్టి కేసును తిప్పర్తి పోలీసులు ఛేదించి మోసగాళ్లను పట్టుకున్నారు. 31 మంది నిరుద్యోగ మహిళల నుండి 10 లక్షల ముప్పై రెండు వేల రూపాయలను వసూలు చేసిన మహమ్మద్ నసిర్, గాజుల జ్యోతి అలియాస్ జ్యోతి రాణిలను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు.. ఇందులో ఏ1గా మొహమ్మద్ నసీర్, ఏ2గా గాజుల జ్యోతిలపై కేసులు నమోదు చేసినట్లు నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి తెలిపారు..డిఎస్పీ శివరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, తిప్పర్తి మండలం ఇండ్లూరుకు చెందిన ఏపురి హెప్సిబా అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.. నిందితులు అయిన మహమ్మద్ నసీర్, జ్యోతి రాణిలు కలిసి అమాయక నిరుద్యోగ మహిళలకు జిల్లా కోర్టులో కాంట్రాక్ట్ స్వీపర్, అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ, మోసపూరిత హామీలు ఇచ్చి కొంతమంది వద్ద నుండి 5 లక్షల చొప్పున, మరికొంత మంది నుండి 20 నుండి 30 వేల రూపాయల చొప్పున వసూలు చేసినట్లు తేలిందన్నారు.. మొత్తం 31 మంది బాధితులు నల్లగొండ, తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాలకు చెందిన వారిగా గుర్తించామని, వారి వద్ద నుండి మొత్తం 10 లక్షల పై చిలుకు నగదును అక్రమంగా వసూలు చేసినట్లు తెలిపారు.. వీరిపై తిప్పర్తి పోలీస్ స్టేషన్ లో 4 కేసులు,



నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ 3 కేసుల చొప్పున నమోదు అయినట్లు తెలిపారు.. వారి నుండి రెండు సెల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్, పదివేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వివరాలు తెలిపారు.. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన శాలిగౌరారం సిఐ కె.కొండల్ రెడ్డిని, తిప్పర్తి ఎస్ఐ సాయి ప్రశాంత్ ని, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డిని, కానిస్టేబుల్ రాంరెడ్డిలను, పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ప్రత్యేకంగా అభినందించారు..అమాయకులైన నిరుద్యోగ యువతకు జాబ్ ఇప్పిస్తామంటూ, మాయ మాటలు చెప్పి డబ్బులు అడిగే వాళ్లను నమ్మి మోసపోవద్దని ఎస్పి శరత్ చంద్ర పవార్ యువతకు సూచించారు.. ప్రభుత్వ ఉద్యోగాలు ఎప్పుడూ ఆఫిషియల్ నోటిఫికేషన్‌ల ద్వారా, పరీక్షల ద్వారా మాత్రమే వస్తాయని, మీ నిరుద్యోగాన్ని ఆసరా చేసుకొని కొంత మంది మోసగాళ్లు వారి స్వలాభం కొరకు అవకాశంగా మలుచుకుంటున్నారని అన్నారు. అందువలన నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండాలని మాయ మాటలు నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని తెలిపారు..

# మునుగోడు 60 – 70 సంవత్సరాలు గా చాలా వెనుకబడి ఉంది

- కరెంట్ విషయంలో చాలా రకాల సమస్యలు ఉన్నాయి
- రాబోయే మూడు నాలుగు సంవత్సరాలలో కరెంటు సమస్యలు లేకుండా చేయాలి
- మునుగోడు లో కరెంటు సమస్యలపై మునుగోడు క్యాంపు కార్యాలయంలో ఎన్నోసార్లు అధికారులతో సమీక్ష లు నిర్వహించాము
- మునుగోడు నియోజకవర్గంలో కరెంటు సమస్యల పరిష్కారం, విద్యుత్ పనుల అభివృద్ధి కోసం 34 కోట్ల రూపాయలు మంజూరు చేయండి
- నాణ్యమైన, భద్రతతో కూడిన కరెంటు ఇచ్చేలా రాబోయే కాలంలో ప్రజా ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తుంది
- అన్ని రకాలుగా వెనుకబడిన మా మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని అభివృద్ధి చేయండి
- మునుగోడు నియోజకవర్గ కరెంటు సమస్యల పరిష్కారం, విద్యుత్ పనుల అభివృద్ధి కోసం మునుగోడు నియోజకవర్గ నాయకులతో కలిసి హైదరాబాదులోని టీజీఎస్పీడీసీఎల్ రాష్ట్ర కార్యాలయం లో సీఎండీ ముషారఫ్ తో జరిగిన సమీక్ష లో...... మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 13(క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న కరెంటు సమస్యలు విద్యుత్ పనుల అభివృద్ధి పై మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులతో కలిసి హైదరాబాదులోని టీజీ ఎస్పీడీసీఎల్ రాష్ట్ర కార్యాలయంలో సిఎండి ముషారఫ్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .. ఈ సమీక్ష సమావేశంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న లో వోల్టేజి సమస్య, అదనపు ట్రాన్స్ఫార్మర్ల కేటాయింపు, అదనపు సబ్ స్టేషన్ ల నిర్మాణం, లూజు లైన్ల సమస్యలు, గృహాలు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల పైన ప్రమాదకరంగా ఉన్న కరెంటు వైర్లు తొలగింపు సమస్యలతోపాటు మరికొన్ని సమస్యలను సీఎం డి ముషారఫ్, యాదాద్రి నల్గొండ జిల్లాలకు సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు... ముఖ్య నాయకులు చెప్పిన సమస్యలను సావధానంగా విన్న సిఎండి ముషారఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న యాదాద్రి నల్గొండ జిల్లాల విద్యుత్ అధికారులను ఆదేశించారు.... నాణ్యమైన, భద్రతతో కూడిన కరెంటు ఇచ్చే విధంగా రాబోయే కాలంలో ప్రజా ప్రభుత్వం విద్యుత్ శాఖలో సమూలమైన సంస్కరణలు తీసుకొస్తుందని... ఆ సంస్కరణలు మొదట మునుగోడు నియోజకవర్గం నుండి మొదలుపెట్టాలని, మునుగోడు నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని విద్యుత్ అభివృద్ధి పనులు చేయాలని సిఎండి ముషారఫ్ ని కోరారు.. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొని ఉన్న కరెంటు సమస్యలు పరిష్కరించడానికి 34 కోట్ల రూపాయల అవసరమవుతున్నాయని, ప్రత్యేక దృష్టితో 34 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలని ముఖ్య నాయకులతో కలిసి సీఎండి ముషారఫ్ కి వినతి పత్రం అందజేశారు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. విద్యుత్ శాఖలో పనిచేసే అధికారులు విధుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వేధించి ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న విషయాలు నా దృష్టికి వచ్చాయని దీనివల్ల ప్రజాప్రతినిధులుగా మాకు , ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు.. దయచేసి ఎవరైతే అవినీతి పాల్పడుతున్నారో వారి పైన కఠిన చర్యలు తీసుకోని స్ట్రీమ్ లైన్ చేయాలని సీఎండి ముషారఫ్ ని కోరారు.. మునుగోడు పైన ప్రత్యేక దృష్టి ఉంటుందని, వ్యవసాయ పొలాల మధ్యన ఉన్న ట్రాన్స్ఫార్మర్స్ వెంటనే మార్పిస్తామని, ట్రాన్స్ఫార్మర్ల ఎత్తు పెంచాల్సిన అవసరం ఉందన్నారు సిఎండి ముషారఫ్ ..., అగ్రికల్చర్ డిపిఆర్లకు ఏబి స్విచ్లు మొత్తం పెంచుతామని, మే నుండి జూన్ మధ్యలో ఏబీ స్విచ్లు మొత్తం రిపేర్ చేయాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు.. మునుగోడుపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పిన సిఎండి ముషారఫ్ కి మునుగోడు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. ఈ సమావేశంలో నల్గొండ యాదాద్రి జిల్లాల విద్యుత్ అధికారులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు....





# జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా జిల్లెల్ల రాములు




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్ కర్నూలు జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి తన నియామకానికి సహకరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని మంగళవారం హైదరాబాదులో ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఎస్సీ, ఎస్టీలకు తగు న్యాయం చేస్తానని రాములు అన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు మాజీ సభ్యులు బాలాజీ సింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ కౌన్సిలర్స్ గోరటి శ్రీను, చిన్న రాంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, షానవాజ్, మాజీ సర్పంచ్ లు దామోదర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ నాయక్, హరిశ్వర్ రెడ్డి, రవిగౌడ్, కురుమిద్ద రవి, భాస్కర్, చంద్ర కాంత్, వెంకటేష్, సురేష్, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు, నక్సలైట్లు ఈ దేశానికి ప్రమాదకరం : అక్కారి మహేష్



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్.బి.నగర్ విభాగ్ కార్యాలయంలో అర్బన్ నక్సల్స్ అనే అంశంపైన పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అక్కారి మహేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హింసకు తావుండకూడదనే ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ నిర్వహిస్తున్న "ఆపరేషన్ కగార్" ను ఆపాలంటూ ప్రస్తుత ముఖ్యమంత్రి అలాగే ప్రతిపక్ష నాయకుడు అయినటువంటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కోరడం శోచనీయాంశం అని అన్నారు. అభివృద్ధికి ఆటంకాలు అయినటువంటి నక్సల్ మరియు మావోయిస్టులపై ఎందుకు ఉక్కు పిడికిలి బిగించరాదో చెప్పాలని ప్రశ్నించారు. నక్సలైట్ల యొక్క చరిత్రను తెలియజేస్తూ వారు ముఖ్యంగా వారి యొక్క రక్త దాహాన్ని తీర్చుకోవడం కోసం సామాన్య ప్రజలను వర్గ శత్రువులుగా భావిస్తూ వారి రక్తాన్ని కళ్ళజూడడమే వారి ఉద్దేశం అంటూ వర్గ శత్రువు యొక్క రక్తాన్ని కళ్ళ చూడని వాడు నక్సలైటే కాదనేది వారి నమ్మకం అని ఎండగట్టారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు పెట్టుబడిదారులకు వ్యతిరేకమంటూనే సామాన్య కూలీలు ప్రయాణించే కాకతీయ ఎక్స్ప్రెస్ లోని రెండు భోగీలను తగలబెట్టడం, వారి సిద్ధాంతం నచ్చక వారితో దూరంగా ఉన్నవారిని ఇన్ ఫార్మర్ల నేపంతో, అలాగే ఎంతోమంది పోలీసు అధికారులను పొట్టన పెట్టుకోవడం, ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడినటువంటి నాయకులను హత్యాగావించటం మావోయిస్టు, నక్సల్స్ మరణకాండకు ప్రతిరూపం అన్నారు. ఇంటలెక్టువల్స్ ముసుగులో ప్రభుత్వ జీతాలు, పెన్షన్లు తీసుకుంటూనే ప్రభుత్వంపైన తిరుగుబాటు చేసే నక్సల్స్కు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. నక్సలిజం అడవుల్లో అంతరించి, పట్టణాల్లో పెరుగుతోంది. విద్యాబుద్ధులు నేర్పాల్సిన విద్యాకమిషన్లోని ఉన్నతాధికారులు కూడా నక్సలైట్ల మద్దతుగా మాట్లాడం సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం శోచనీయమైన అంశం అన్నారు. ఈలాంటి నరహంతక నక్సలైట్లను ఏరి పారెయ్యడాన్ని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ స్వాగతిస్తుంది అని అన్నారు. "ఆపరేషన్ కగార్" ను కొనసాగించాలని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్,అజయ్,చంపాపేట్ నగర కార్యదర్శి విశ్వతేజ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు

**సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**



**సంస్థాన్ నారాయణపూర్, మే 13(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాలు అభివృద్ధి నిధులు ఇవ్వకపోవడం గ్రామాలు పై దృష్టి పెట్టపోవడం అభివృద్ధి చేయకపోవడం మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చేస్తూనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన గాలికి వదిలేశారు.. తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ అందాల ప్రపంచ సుందరిలతో చుట్టూ తిరుగుతున్నాడు. స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించడంలో శ్రద్ధ చూపకపోవడం. అందాల పోటీల కోసం రివ్యూలు చేస్తున్నాడు, అందాల భామలకు కుక్కలు కనబడకుండా కుక్కలను ఎత్తుకు పోయి చంపుతున్నారు.. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా పాల్పడుతూ అప్పుల బాధలతో చనిపోయిన సర్పంచుల కుటుంబాల కోసం రివ్యూ చేయడానికి కనీస సమయం లేదు. వేలాది మంది పోలీసులను, ప్రభుత్వ అధికారులను నియమించి అందాల ఇబ్బంది కలగకుండా చూస్తున్నాడు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అలా ఇబ్బందులు పడుతూ ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని అన్నారు.





# సీబీఎస్ఈ బోర్డు పదవ తరగతి ఫలితాలలో జీనియస్ విద్యార్థుల ప్రభంజనం

**భువనగిరి టౌన్ క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** సీబీఎస్ఈ బోర్డు ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో భువనగిరికి చెందిన జీనియస్ హై స్కూల్ చెందిన విద్యార్థులు ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి తమ సత్తా చాటారని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయిలో కూడా రాణిస్తున్నామని అన్నారు 69 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన జిల్లాలో ఏకైక విద్యాసంస్థ జీనియస్ పాఠశాల అని అన్నారు. ఈ సందర్భంగా ఇట్టి ఫలితాలకు సహకరించిన తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు నిరంతరం విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే మా యొక్క లక్ష్యమని అన్నారు.

# ఆలయ విగ్రహ ప్రతిష్టకు ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణ పరిధిలోని చెందిన భగత్ సింగ్ తండాలో నూతన దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మంగళవారం హైదరాబాదులో రూ. 25 వేలు ఆర్థికసాయం అందించారు. ఈనెల 16, 17, 18, 19 తేదీలలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావాలని ఉప్పల వెంకటేష్ కు ఆలయ కమిటీ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధమోని రమేష్ గౌడ్, భగత్ సింగ్ తండా నాయకులు రాజు నాయక్, బాలు నాయక్, హర్యా నాయక్, దేవేందర్ నాయక్, భాస్కర్ నాయక్, బోడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# వైకుంఠధామాల్లో కనీస సౌకర్యాలు కల్పించండి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముకేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మీర్పేట్ లోని పెద్దచెరువు వద్ద స్మశాన వాటిక, లెనిన్ నగర్ వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్న స్మశాన వాటిక, జిల్లేల్ గూడ స్మశాన వాటికలో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, అందుబాటులో స్మశానవాటికలు ఉన్న ఉపయోగకరంగా లేవని ప్రజలు వేరే ప్రాంతాల్లో ఉన్న స్మశాన వాటికలకు తీసుకుని వెళ్తున్నారని కనీస వసతులు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని స్నానాల గదులు, లైటింగ్ సిస్టం, పిచ్చి మొక్కలు లేకుండా అక్కడ మొత్తం శుభ్రంగా ఉంచాలని మీర్పేట్ మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ చంద్రశేఖర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మీర్పేట్ కార్పొరేషన్ లో రోహ్యింగులు ఎక్కువగా కనిపిస్తున్న సందర్భంగా దేశభద్రతలో భాగంగా వారి ఆధార్ కార్డులు చెక్ చేయగలరని వారిని ఇక్కడి నుంచి పంపియగలరని మీర్పేట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, మీర్పేట్ మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి గాజుల మధు, మాజీ కార్పొరేటర్ బీమ్ రాజ్, రాష్ట్ర నాయకులు స్థూల ప్రభాకర్, గోపీనాథ్, తుమ్మల రమేష్, సిద్దాల శ్రీనివాస్, మల్లికార్జున్, రాఘవేందర్, హైందవి, కృష్ణా రెడ్డి పాల్గొనడం జరిగింది.

## సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేయాలి.

**బిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్ కుమార్.**



**సంస్థాన్ నారాయణపూర్, మే 13(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు వెంటనే అందజేయాలని బిఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండమల్ల సతీష్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ నిరుద్యోగులు సబ్సిడీ రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ తప్పనిసరి పెట్టడంతో నిరుద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలు పెట్టుకొని నిరుద్యోగ యువత యువ వికాసానికి దరఖాస్తులు చేసుకుంటే సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం ద్వారా ఎంతో మంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను కోల్పోతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడానికి గతంలో ఏ ప్రభుత్వం పెట్టని నిబంధన పెట్టి నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు జల్లిందన్నారు.నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సబ్సిడీ రుణాలు అందజేయడానికి ఇలాంటి నిబంధనలు పెట్టకుండా రుణాల మంజూరులో బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా ప్రభుత్వమే యువ వికాసం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభావవంతమైన తరగతి గది బోధన పద్ధతుల అమలుకై

- ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలే అత్యంత కీలకం
- డిఇఒ రమేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** ప్రభావవంతమైన విద్యావ్యవస్థను, దాని అమలుకు అత్యంత ప్రభావవంతమైన మూలస్తంభం ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయులు సరైన నైపుణ్యాలు, వనరులతో సన్నద్ధమైనప్పుడే తరగతి గది వాతావరణాన్ని సరిగ్గా ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా నిరంతరం బోధన పద్ధతులు కొనసాగుతాయని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం తెలకపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి గణిత ఉపాధ్యాయులకు ప్రారంభమైన మొదటి విడత ఉపాధ్యాయుల శిక్షణా తరగతులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులను ఉద్దేశించి డిఇఓ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు, మెళకువలను అందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఎంతో మేలు చేస్తుందని డిఈఓ పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయుల ప్రతిభ మరింత మెరుగుపడుతుందన్నారు. ముఖ్యంగా తరగతి గదిలో విద్యార్థుల ఏకాగ్రత, పాఠ్యాంశాలపై శ్రద్ధ పెట్టేలా సులభతరంగా ఆధునిక పద్ధతుల్లో బోధించేందుకు ఈ శిక్షణ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ శిక్షణ తరగతులు నేటి నుంచి ఈ నెల 31 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. శిక్షణా తరగతులు నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో విద్యార్థులు చర్చించి, అమలు




చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల గణిత సామర్థ్యాల పెంపుపై గణిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. అనంతరం పాఠశాలలో కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి రోజువారిగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కురుమయ్య, శిక్షణా కేంద్రం ఇన్చార్జి, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, జిల్లాస్థాయి శిక్షణను అందించే ఆర్పిలు శ్రీకాంత్, శ్రీనివాసులు, హరికృష్ణ ప్రసాద్, జంగయ్య గణితం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా బడంగ్పేట్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుద్ధ సిబ్బందికి కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి గొడుగులు, వాటర్, బాటిల్స్ క్యాప్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ శ్యాంసుందర్, శానిటైన్స్పెక్టర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

**గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్- ఎన్.లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపూర్,మే 13క్రైమ్ మిర్రర్):** తెలంగాణ గిరిజన గురుకుల బాలుర కళాశాల మునుగోడు, సంస్థాన్ నారాయణ పూర్ లో ఇంటర్మీడియట్ ప్రథమ సం""లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశము కొరకు 2025 పదవ తరగతి లో ఉత్తీర్ణత పొందిన బాలురకు తేదీ.15.05.2025 న 11.00 గంటలకు తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాల (బాలుర), మిర్యాలగూడ,అవంతిపురం లో కౌన్సిలింగ్ నిర్వహించబడును. అట్టి కౌన్సిలింగ్ కు విద్యార్థినీ విద్యార్థులు హాజరు కాగలరు. బదిలీ ధృవీకరణ పత్రము. పదవ తరగతిలో సాధించిన మార్కుల మేమో (2024-25), స్టడీ మరియు కండక్ట్ సర్టిఫికేట్. కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము (2024-25, గ్రామీణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ.1,50,000/- పట్టణ ప్రాంతమునకు సంభందించిన వారు రూ.2,00,000/- కు మించరాదు. ఆధార్ జిరాక్స్,స్పోర్ట్స్, అర్ఫాన్, పిహెచ్సి ధృవీకరణ పత్రములు, 3 కలర్ ఫోటోలు, రెండు జతల నకలు కాపీలుతో హాజరు కాగలరని ప్రాంతీయ సమన్వయ అధికారి నల్లగొండ రీజియన్ ఇ.బలరాం తెలిపారు.

## భారత ఆర్మీ ని కించపరచిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఓల్డ్ సిటీ సయ్యద్ నజీర్ నిర్వహిస్తున్న ఫేస్‌బుక్ ఛానెల్ (తెలంగాణ స్టార్స్ ఛానల్)లో పెహల్గామ్ దాడికి సంబంధించి భారత సైన్యాన్ని అవమానించి కించపరుస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ చైతన్య అనే వ్యక్తి మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.

## ఆపరేషన్ సింధూర్ పై వ్యతిరేక పోస్టులు

**ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఆపరేషన్ సింధూరం కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ సామాజిక మాధ్యమాలలో అవమానకరమైన విధంగా శ్రీనివాస్ అనే వ్యక్తి పబ్లిక్ అసెంబ్లీ అనే గ్రూప్‌లో అనుచిత పోస్టులు ప్రచురించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ ఆపరేషన్ సింధూరంలో భాగంగా త్రివర్ణ పతాక యాత్రలు నిర్వహిస్తున్నందుకు వ్యతిరేకంగా శ్రీనివాస్ చేసిన పోస్టులు దేశభక్తిని అవమానించే విధంగా ఉన్నాయని భావించి, ఆయన్ను విచారించి, సంబంధిత చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఫిర్యాదును బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, జెక్కిడి మధుసూదన్ రెడ్డి, శివకుమార్, అరవింద్, ప్రవీణ్ గౌడ్, హైందవి రెడ్డి, శశివర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.





## నాదర్గుల్లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ సంయుక్తంగా బాలాపూర్ మండల పరిధిలోని నాదర్గుల్లో భాగ్యనగర్ రైతు సేవ సహకార బ్యాంకు చైర్మన్ మర్రి నరసింహారెడ్డి అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు నరసింహ రెడ్డి మాట్లాడుతూ విశ్వవిదాయలం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించడం ఒక మంచి కార్యక్రమమని, అధునాతన వ్యవసాయంపై అవగాహన కల్పించి రైతులను చైతన్యవంతుల చేయడం ద్వారా పంటలో మంచి దిగుబడి సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బంగారు బాబు, డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి, రైతులు, శాస్త్రవేత్తలు డిజిటల్ అగ్రికల్చర్ డైరెక్టర్ డా బాలాజీ నాయక్, ఉద్యానవన శాస్త్రవేత్త డా రజిని, ఎంఏఓ సకలేష్, ఏఈఓ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కృష్ణారావు మద్దూరు రాక

**మద్దూర్, మే 14:-** ఈనెల 15న మద్దూరు మండలానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వస్తున్నారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, కొడంగల్ నియోజకవర్గం లో పర్యటిస్తున్న సందర్భంగా మద్దూరు మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పైలెట్ ప్రాజెక్టుగా మంజూరైన హన్మా నాయక్ తండలో నిర్మాణం అవుతున్న పనులను పర్యవేక్షించుటకు వస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే మద్దూరు మండల కేంద్రంలోని కాడ అభివృద్ధి నిధుల నుంచి మంజూరైన మోడల్ అంగన్వాడి భవనాన్ని చూపించాలని ఇంకా ఆ భవనానికి కావలసిన చిన్నపిల్లలు ఆడుకునే జారుడుబండ ఇంకా దానికి కావలసిన అవసరాలు ఎంత అవసరం ఉందో సిబ్బందితో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు.....





# విత్తనాలు కొనేముందు జాగ్రత్త-కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):-** రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు సూచించారు.. తక్కువ ధరకు ఆశపడి అనధికారిక డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. వ్యవసాయ సాగులో రైతులు ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో, రాష్ట్ర ప్రభుత్వం విత్తన కేంద్రాలను ఏర్పాటు చేసి రాయితీలపై రైతులకు విత్తనాలను అందజేస్తున్నట్లు చెప్పారు.. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద, తెలంగాణ విత్తన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విత్తన కేంద్రాన్ని ప్రారంభించి, 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె ఎరువుల విత్తనాల పంపిణీని ప్రారంభించారు.. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు కల్తీ విత్తనాలు కొని మోసపోకుండా, తెలంగాణ విత్తన సంస్థ ద్వారా పంపిణీ చేసే విత్తనాలు మాత్రమే కొనాలని చెప్పారు. వివిధ రకాల విత్తనాలు బ్లాక్ మార్కెట్లో అమ్మకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతుల బయోమెట్రిక్ హాజరు తీసుకుని విత్తనాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, రానున్న వ్యవసాయ సీజన్లో సన్న బియ్యం విత్తనాలు ఎక్కువగా అవసరం అవుతాయని, ఈ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని సన్నబియ్యం విత్తనాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు తక్కువ ధరకు ఆశపడి నిబంధనలు లేని, నాణ్యత ప్రమాణాలు లేని విత్తనాలను కొనుగోలు చేసి మోసపోవద్దని కోరారు. తెలంగాణ విత్తన సంస్థ జారీ చేసిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని, ప్రత్యేకించి పత్తికి సంబంధించి అనుమతులు లేని లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పత్తి విత్తనాల పాకెట్లు 901 రూపాయలకు అమ్మడం జరుగుతున్నదని, ఎవరైనా ఎక్కువ ధరకు అమ్మినట్లయితే కఠిన చర్యలు




తీసుకుంటామని హెచ్చరించారు. పత్తి విత్తనాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే 8977751452 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, పాకెట్ పై తయారు చేసిన తేదీ, ఎక్స్పైరీ తేదీ అన్నింటిని జాగ్రత్తగా గమనించాలని, రసీదు జాగ్రత్తగా ఉంచుకోవాలని చెప్పారు. ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె ఎరువుల విత్తనాలను మంగళవారం నుండి అమ్మడం ప్రారంభించడం జరిగిందని, మండల కేంద్రాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు సంబంధిత వ్యవసాయ అధికారి ద్వారా ఆన్లైన్లో అనుమతులు తీసుకోవాలని ఆమె చెప్పారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీని రద్దు చేయాలి



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మండలంలోని వాడగూడెం శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీకి ఇసుక క్వారీ కేటాయించడం చట్ట విరుద్ధంమని ఆ క్వారీని రద్దు చేయాలని పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సొసైటీ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు.శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీ ఇసుక క్వారీ వద్ద మంగళవారం సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సొసైటీ సంఘం సభ్యులు నిరసన తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి క్వారీ ఏర్పాటుకు అనుమతి తీసుకొని జాయింట్ సర్వే జరి పించి పగిడిద్ద రాజు సమ్మక్క సారక్క ఎస్టి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు సంఘం ద్వారా పొంది ఉన్నా కానీ దానికి విరుద్ధంగా వాడగూడెం 4,వాడ గూడెం 5 ఇసుక క్వా రీలకు గ్రామసభ నిర్వహించి శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీకి ఆమోదం తెలిపారని సమ్మక్క సారక్క సొసైటీ జాయింట్ సర్వే చేసినప్పుడు శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఇసుక క్వారీలేబర్ కాంట్రాక్టు మ్యాక్ సొసైటీ లేదని అన్నారు.జరిగిన అన్యాయం పై హైకోర్టును ఆశ్రయించగా కోర్టు మ్యాక్స్ సొసైటీని రద్దు చేయాలని ఇసుక క్వారీ తవ్వకాలను ఆపివేయాలని అన్ని శాఖలకు కోర్టు ద్వారా నోటీసులు వచ్చిన తవ్వకాలు ఆపడం లేదని గిరిజనులకు ఉపాధి లేకుండా భారీ యంత్రాలతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని వాపోయారు.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి న్యాయం చేయాలని గతంలో ఇచ్చిన మ్యాక్ సొసైటీ అనుమతులను రద్దుపరిచి మరల గ్రామసభ నిర్వహించి సమ్మక్క సారక్క సొసైటీకి న్యాయం చేయాలని కోరారు.లేనియెడల గిరిజ నుల అందరం కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి అయినా సిద్ధమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సమ్మక్క సారక్క ఇసుక క్వారీ సొసైటీ అధ్యక్షుడు వాసం మల్లయ్య,ఉపాధ్యక్షుడు పోలబోయిన రవరాజు,మాజీ ఉపాధ్యక్షులు వాసం బుచ్చయ్య,మడి సతీష్,రాధాకృష్ణ, వాసం జమున,కల్తీ లక్ష్మి,వాసం లక్ష్మి, వాసం రజిత,మల్లి కార్జున్,నరసయ్య లక్ష్మి,పాల్గొన్నారు.